
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ
సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 20-11-2025 సంపుటి : 1 సంచిక : 77 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

# కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు అనేక సంక్షేమ పథకాలు :
# రాష్ట్ర మంత్రి స్వామి మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య









## – అన్నదత సుఖీభవ రెండో విడత కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి, మారి టైం బోర్డు చైర్మన్ సత్య

**మర్రిపూడి : ప్రజలకి చేరువ**

రైతుల ఆదాయం రెట్టింపు, వారి సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ పథకం రెండో విడత కార్యక్రమంలో భాగంగా బుధవారం కొండపి నియోజకవర్గం, మర్రిపూడి మండల కేంద్రంలో నియోజక వర్గ పరిధిలోని 36,808 మంది రైతులకు సంబంధించిన 24.72 కోట్ల రూపాయల మెగా చెక్కు ను మంత్రి డా డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఎపి మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ లతో కలసి లబ్ధిదారులకు అందచేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సాగు భూమి కలిగి ఉన్న భూ యజమాని రైతు కుటుంబాలకు, అటవీ భూమి సాగుదారు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయలు, పిఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6 వేల రూపాయలు వెరసి సంవత్సరానికి 20 వేల రూపాయలు చొప్పున ఆర్ధిక సహాయం అందిస్తూ రైతులను ఆదుకోవడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం ఆగష్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో మొదటి విడత కింద కేంద్ర , రాష్ట్ర నిధులు కలిపి రాష్ట్రంలోని మొత్తం 46,85,838 రైతుల ఖాతాల్లో 3174.43 కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందన్నారు. ఈ రోజు రెండో విడత కింద 3135.01 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రెండు విడతలు కలపి మొత్తం 6309 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాలో రెండో విడత 2.68 లక్షల మంది రైతులకు 180.36 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం రెండు విడతలు కలపి జిల్లాలో సుమారు 361 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి వివరించారు. కొండపి నియోజకవర్గ పరిధిలో రెండో విడత 36808 మంది రైతుల ఖాతాల్లో 24.72 కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందన్నారు. మొత్తం రెండు విడతలు కలిపి కొండపి నియోజక వర్గం పరిధిలో 49 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మర్రిపూడి మండల పరిధిలో 7920 మంది రైతులకు రెండో విడత 5.30 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.



మండల పరిధిలో రెండు విడతలు కలపి మొత్తం 10.28 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వివరించారు. ఒక్క మర్రిపూడిలో రెండో విడత 1057 మంది రైతులకు 74 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ మండలానికి రెండు డ్రోన్స్ వంతున సబ్సిడీ తో రైతులకు అందచేయడం జరుగుచున్నదన్నారు. రానున్న రోజుల్లో రైతులకు ఎన్ని డ్రోన్స్ అవసరమైతే అన్ని సబ్సిడీ తో ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే సబ్సిడీ తో దాణా ఇవ్వడంతో పాటు గోకులం షెడ్స్ మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో వెనుకబడిన నియోజకవర్గం కొండపి నియోజకవర్గం కాగా, ఈ నియోజకవర్గంలో మర్రిపూడి మండలం వెనుకబడిన మండలం అని, ఈ మర్రిపూడి మండల అభివృద్ధి కి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీ పి రాజాబాబు మాట్లాడుతూ... రైతులకు అన్ని విధాలా అండగా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. మన జిల్లాలో ప్రధానంగా కాలువలు, చెరువులు, వర్షం ఆధారిత వ్యవసాయం జరుగుతున్నట్లు తెలిపారు. సేద్యంలో టెక్నాలజీని వినియోగించుకోవాలని రైతులకు ఆయన పిలుపునిచ్చారు. పశ్చిమాసియా దేశాలు టెక్నాలజీని ఆధారంగా చేసుకుని వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ మార్కెట్లో మంచి ధర ఉన్న పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ఈ దిశగా టెక్నాలజీని ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. భూముల రకాన్ని బట్టి మారిన పరిస్థితులకు అనుగుణంగా రసాయనాల వినియోగము ఉండాలి తప్ప ఒకే ధోరణి సరికాదన్నారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దిశగానే రైతు సేవా కేంద్రాల పరిధిలో భూముల స్వభావము, వాటి సారాన్ని పరీక్షిస్తున్నట్లు చెప్పారు. స్థానిక పంటల ఉత్పత్తి, వాటికి అవసరమైన ఎరువుల సరఫరాతో పాటు పంటలకు తగిన మార్కెట్ సౌకర్యాన్ని కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. తాజాగా విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో 33 కంపెనీలు ప్రత్యేకంగా వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చేలా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు వారి అభిప్రాయాలను కూడా తెలుసుకునేలా వారం రోజులు పాటు ' అన్నదాత – సుఖీభవ ' కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కొత్త పద్ధతుల్లో వ్యవసాయం చేసేలా రైతులకు అన్నివేళలా అధికారులు అండగా ఉంటారని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న డబ్బులను వ్యవసాయ అవసరాలకే వినియోగించుకోవాలని సూచించారు. భౌగోళికంగా భిన్న పరిస్థితులు ఉన్న ప్రకాశం జిల్లాలో వ్యవసాయంతో పాటు అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫ్లోరైడ్ నీటి సమస్యను పరిష్కరించడంతో పాటు వెలుగొండ ప్రాజెక్టును కూడా త్వరగా అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. భూములు విస్తారంగా ఉండడము వలన పరిశ్రమలు స్థాపించేందుకు పలు కంపెనీలు కూడా వస్తున్నాయన్నారు. మర్రిపూడి మండలంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వీటిని సత్వరమే పరిష్కరించేలా ఈ మండలంపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టరుకు చెప్తానని కలెక్టర్ తెలిపారు. ఏపీ మారి టైమ్ బోర్డు చైర్మన్ శ్రీ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందన్నారు. ఈ రోజు రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికినీ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్స్ కింద సంవత్సరానికి సుమారు 34 వేల కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు అన్నదాత సుఖీభవ పథకం– పి ఎం కిసాన్ పథకం కింద రెండో విడత లో సుమారు 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో 3135 కోట్ల రూపాయలు జమ చేస్తుండగా, కొండపి నియోజక వర్గంలో 36808 మంది రైతుల ఖాతాల్లో 24.72 కోట్ల రూపాయలు జమచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో కొండపి నియోజకవర్గంలో సుమారు 100 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే మర్రిపూడి, టంగుటూరు రోడ్డు మరమ్మత్తులపై రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి గారితో మాట్లాడటం జరిగిందని, త్వరలో ఈ రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కొండపి నియోజకవర్గం, ముఖ్యంగా ఈ మర్రిపూడి మండలం చాలా వెనుకబడిన ప్రాంతాలు, ఈ ప్రాంతంలో చిన్న కారు, సన్న కారు రైతులకు సంబంధించి రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, వీటి పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. నియోజక వర్గం అభివృద్ధి కి కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల విశాఖపట్నం లో ముఖ్యమంత్రి గారి సారథ్యంలో 16 లక్షల కోట్ల రూపాయల మేర వివిధ పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు. మన ప్రాంతానికి కూడా సీబీజడ్ ప్లాంట్ రాబోతున్నట్లు తెలిపారు. మారిటైమ్ బోర్డు కు సంబంధించి 1 లక్షా 67 వేల కోట్ల రూపాయలతో 23 కంపెనీ లతో విశాఖపట్టణం సమ్మిట్ లో ఒప్పందాలు చేసుకోవడం జరిగిందన్నారు. సుమారు ఒక లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నట్లు తెలిపారు. తద్వారా ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి శ్రీ శ్రీనివాస రావు, కనిగిరి ఆర్ డి ఓ శ్రీ కేశవర్ధన్ రెడ్డి, కొండపి నియోజకవర్గం ప్రత్యేక అధికారి శ్రీమతి కళావతి, నియోజక వర్గ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలు సంతోషంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వం ధ్యేయం ఎమ్మెల్యే ఉగ్ర











**- అన్నదాత సుఖీభవ రెండో విడత కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు ఉగ్ర**

**- రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే ఉగ్ర**



**వెలిగండ్ల : ప్రజలకి చేరువ**

రైతన్నలు సంతోషంగా ఉండాలన్నదే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా వెలిగండ్లలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో 42,302 మంది రైతులకు 28.42 కోట్లు నిధులు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రెండవ విడత మంజూరు కాగా వాటికి సంబంధించిన చెక్కును వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో కలిసి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2014-19 లో మంచి పనులు చేసినప్పటికీ చేసిన మేలును చెప్పుకోలేక అధికారంలోకి రాలేకపోయామన్నారు. చేసిన ప్రతి మేలును ప్రజల్లోకి తీసుకువెళ్లి మళ్ళీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని ఎన్డీఏ కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు.

# డ్రోన్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయానికి మరింత సులపదాయకం : ఎమ్మెల్యే ఉగ్ర







**వెలిగండ్ల : ప్రజలకి చేరువ**

డ్రోన్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయాన్ని మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. వెలిగండ్లలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పంట పొలాల్లో ఎమ్మెల్యే ఉగ్ర స్వయంగా డ్రోన్ ఆపరేట్ చేశారు. దాని పనితీరును పరిశీలించారు. డ్రోన్ల ద్వారా ఎరువులు, పురుగుమందుల పిచికారి చేయడం ద్వారా రైతులకు సాగులో ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. అంతేకాకుండా రైతులకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి తైక్వాండో పోటీల కు ఉమ్మడి జిల్లా క్రీడాకారులు.




**చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి**

ఈనెల 21నుండి 23 వరకు పంజాబ్ రాష్ట్రం,జలంధర్ పిఎపి ఇండోర్ స్టేడియం లో జరుగు 8వ క్యాడెట్ జాతీయ స్థాయి క్యొరుగి అండ్ పూమ్ సే తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీల కు ఉమ్మడి జిల్లా కు చెందిన క్రీడాకారులు క్యొరుగి అండర్ 41 కెజి ల డివిజన్ లో ఆరిలోవ సహస్ర స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు గండి కారుణ్య సంధీఫ్,అండర్ 45 కెజి లో వశిష్ట,అనకాపల్లి కు చెందన విద్యార్ది అండర్ 47 లో బొచ్చా కార్తీక లుపూమ్ సే డివిజన్ఇండివిద్యుఅల్,మిక్షుడ్ ఫెయిర్, గ్రూఫ్ మెన్ అండ్ ఉమేన్ డివిజన్ లో గండి కారుణ్య సందీప్,బొసరి రాఘవ, డి రుద్రక్ష రెడ్డి,చోడవరం క్రీడాకారులు నమ్మి రిషీతాంజాలి, మేఘన, అనకాపల్లి బొచ్చా కార్తీక లు జాతీయ స్థాయి పోటిలకు ఎంపిక అయ్యారు. క్రీడాకారుల ను,సీనియర్ కోచ్ కొల్లిపర ప్రదీప్ కుమార్, కోచ్ లు గండి శేఖర్, సి హేచ్ ప్రసన్న మణి కుమార్,జిల్లా ట్రెజరర్, నేషనల్ రీఫరీలు చవల చంద్రశేఖర్, దూళం రమేష్ లను తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్,ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ టి హర్ష వర్దన ప్రసాద్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అబినందించారు అని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అండ్ కోచ్ పల్లం మురళీకృష్ణ తెలిపారు.

# ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి జమ



**రావికమతం ప్రజలకి చేరువ ప్రతినిధి**
రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పీఎం కిసాన్ నిధి కార్యక్రమున్ని కృషి విజ్ఞాన కేంద్రం లో లాంచనంగా నిర్వహించారు. బుధవారం ఈ పథకం ద్వారా రైతులకు రూ. 7,000/- (అన్నదాత" మరియు పీఎం కిసాన్ ) జమ చేశారు. ఈ కార్యక్రమున్న ముఖ్య అతిధి అయిన్ ప్రోగ్రాం కో-ఆర్డినెటవ్ డా. ఎక్. రాజ్ కుముద్, పాల్గొని జమ చేసిన డబ్బును వ్యవసాయం కొరకు ఉపయోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రధాన మంత్రి నరేంద మోదీ, కోయంబత్తూర్లో అతిథ్యం స్వీకరించి, దక్షిణ భారతదేశం లో ప్రకృతి వ్యవసాయం గురించి చర్చించేరని తెలిపారు. అలాగే రైతు సోదరు-లందరూ ప్రకృతి వ్యవసాయం గురించి తెలుసుకోని ప్రకృతి వ్యవసాయం ప్రారం భించ వలసిందిగా కోరారు. ఈ కార్యమంలో డా. ఎన్. సత్తిబాబు, డా. పి. బాబు, కోటపాడు, చీడి కాడ, రావికమతం, బుచ్చయ్య పేట, కె. కోటపాడు మండలాల ప్రజలు రైతులు పాల్గొని కార్యక్రమున్ని విజయవంతం చేశారు."

# వెల్నెస్ సిబ్బందికి జగన్ పై తగ్గని మమకారం!?

- ప్రభుత్వం మారిన మారని బోర్డులు!?
- పట్టించుకోని అధికారులు స్పందించని పాలకులు!?



**చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి**
ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వం మారిన వెంటనే బోర్డులు మార్చడం ముఖ్యమంత్రుల ఫోటోలు మార్చడం పరిపాటిగా మారింది. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నప్పటికీ వెల్నెస్ సెంటర్ వద్ద కూటమి ప్రభుత్వ బోర్డు గానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి ఫోటోలు కానీ ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో పాటు డిజిటల్ బోర్డు ఏర్పాటు చేసి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నప్పటికీ వాటిని మార్చడంలో సిబ్బంది వెనకడుగు వేయడంలో ఆంతర్యం అంత చిక్కడం లేదు. దీనిపై సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంలో సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంతకీ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉందా లేక కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నదా అన్నది అంత చిక్కని ప్రశ్నగా మారింది. సిబ్బంది ఇంత నిర్లక్ష్యంగా ఎదురు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు సైతం స్పందించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతిని స్పందించి బోర్డులను మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

# సంకల్పించారు.. సాధించారు



**ప్రజలకి చేరువ ప్రతినిధి**
ప్రభుత్వ బడి ఉనికిని కాపాడేందుకు.. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నారు ఉంగరాడ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు. 'మా బడి ప్రత్యేకతలు ఇవీ' అంటూ ఫ్లెక్సీ పెట్టి గర్వంగా ప్రచారం చేస్తున్నారు. చుట్టు పక్కల గ్రామాల్లో పర్యటించి.. తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. మీ పిల్లల బాధ్యత మాది అని హామీ ఇచ్చారు. వారి సాధకబాధకాలు తెలుసుకుని, అండగా నిలిచారు.

63 నుంచి 102కు..

ఈ ఏడాది జూన్ నాటికి పాఠశాలలో 1 నుంచి 8 తరగతుల్లో కేవలం 63 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. కనీసం ఈ సంఖ్య 100 దాటించాలని ఉపాధ్యాయులు భావించారు. సమీప గ్రామాల్లో పర్యటించారు. కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు రాకపోకల్లో కలిగే ఇబ్బందులను చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు జి.రాంబాబు, సర్పంచి శోభా భుజంగరావు ఆలోచించారు. గుళ్లపాడు, లచ్చరాయపురం గ్రామాల నుంచి వచ్చే ఆరుగురు విద్యార్థులకు హెచ్ఎం రూ.36 వేలతో సైకిళ్లు అందజేశారు. యాతపేట, కేఎం వలస, వండానపేట నుంచి వచ్చే విద్యార్థులకు సర్పంచి ఉచితంగా ఆటో ఏర్పాటు చేశారు. ఇందుకు ప్రతి నెలా రూ.4 వేలు వెచ్చిస్తున్నారు. నేడు విద్యార్థుల సంఖ్య 102కు చేరుకుంది.

# గ్రంథాలయంలో దేశభక్తి గీతాల ఆలాపన

**ప్రజలకి చేరువ ప్రతినిధి**
అమరావతి శాఖ గ్రంథాలయంలో దేశభక్తి గీతాలు పాడించారు. పుస్తకాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. విలువైన సందేశాలు ఇచ్చే పుస్తకాలు చదవడం ద్వారా మేధస్సుని పెంచుకోవచ్చుని లైబ్రరీయన్ వెంకాయమ్మ అన్నారు. రేపు గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధాన ఉంటుందని ఆమె అన్నారు.



# గాంధీ పార్క్ మెరుగ్గా ఉండేలా చూడాలి.

**ప్రజలకి చేరువ ప్రతినిధి**



నగరపాలక సంస్థ పరిధిలో ముఖ్యమైన గాంధీ పార్క్ నిర్వహణ మెరుగ్గా ఉండాలని, పార్క్ లో స్కేటింగ్ రింగ్, టాయ్ ట్రైన్ వినియోగంలోకి తీసుకురావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ గాంధీ పార్క్ ని, స్తంభాల గరువు, తారకరామ నగర్, సుగాలీ కాలనీ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గాంధీ పార్క్ నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని, మొక్కల ట్రిమ్మింగ్, లాన్ కటింగ్ ఎప్పటికప్పుడు జరగాలన్నారు. మొక్కలకు నీరు సక్రమంగా అందించాలన్నారు. పార్క్ లో మరమత్తుకు గురైన స్కేటింగ్ రింగ్ ని, టాయ్ ట్రైన్ ని వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులను అలరించేలా చేపల అక్వేరియం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా అక్కడే ఉండాలన్నారు. ప్రతి పనిని థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ సంస్థ ధ్రువీకరించిన అనంతరమే తను నేరుగా పరిశీలించి, బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పారిశుధ్య పనులు మైక్రో ప్యాకెట్స్ వారీగా పిన్ పాయింట్ గా జరగాలన్నారు.పర్యటనలో డిఈఈలు రమేష్ బాబు, హనీఫ్, కార్పొరేటర్ పి.సమత, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బందోబస్తు ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడాలి :కలెక్టర్



**ప్రజలకి చేరువ ప్రతినిధి**
ఈ నెల 27న ఉదయం 10.50 గంటల కు వెంకటపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం రెండవ ప్రాకార శంకుస్థాపనను సీఎం చంద్రబాబు నాయుడు చేస్తారని, కలెక్టర్ తమీమ్ అన్సారియా ఏర్పాట్లు పరిశీలించారు. శంకుస్థాపన అనంతరం సీఎం వెంకటేశ్వర స్వామి దర్శనం చేసి బహిరంగ సభకు వెళ్తారు. కార్యక్రమం, భద్రతా ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని అధికారులు తెలిపారు.

# బాలల హక్కులు కాపాడుదాం

**ప్రజలకి చేరువ ప్రతినిధి**




బాలల వారోత్సవాల్లో భాగంగా బుధవారం గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెదకూరపాడు జిల్లా పరిషత్ హై స్కూల్లో బాలల హక్కులగురించి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ ప్రతినిధి తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1989 లో బాలలకు ఐక్యరాజ్యసమితి ముఖ్యమైన హక్కులు కల్పించింది. వాటిలో 54 ఆర్టికల్స్ ను మూడు భాగాలు గా విభజించింది. అన్ని కలిపి నాలుగు ముఖ్యమైన హక్కులు ఇచ్చింది. అందులో జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధిహక్కు, భాగస్వామ్యం హక్కు, అన్నారు సిస్టర్ డియానా మాట్లాడుతూ పిల్లలు హక్కులతో పాటు బాధ్యత కూడా తెలుసుకోవాలన్నారు మీ జీవితం మీ చేతిలోనే ఉంది అన్నారు. నూతక్కి దిలీప్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో బాల కార్మికులు, ఉన్నట్లయితే బాల్యవివాహాలు జరిగినట్లయితే పిల్లలు పనిలో ఉన్నట్లయితే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా పిల్లలు హక్కులు ఇంట్లో, బడిలో, గ్రౌండ్లో ఉన్నప్పుడే రక్షణ ఉంటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ విద్య హక్కు చట్టం పిల్లల సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సిస్టర్ స్మిత, పవన్, మరియమ్మ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళల స్వీయ రక్షణకు శక్తీ యాప్ కీలకం

## సచివాలయంలో అవగాహన కార్యక్రమం







**ప్రజలకి చేరువ**
మహిళా సంరక్షణ కార్యదర్శి ఆధ్వర్యంలో బహదూర్ పేట సచివాలయం అలాగే పోలీస్ కోటర్స్ 4, 5, 7, 8వ వార్డుల్లో 'శక్తీ యాప్' పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసు సులోచన, శ్రీహిత బృందం పాల్గొని స్థానిక మహిళలకు శక్తీ యాప్ వినియోగం, అత్యవసర సమయాల్లో ఎలా ఉపయోగపడుతుందో, అందుబాటులో ఉండే భద్రతా సేవలను వివరించారు.మహిళల రక్షణ, వెంటనే స్పందించే పోలీస్ సేవలు, %బాబా% ఫీచర్ వంటి అంశాలపై ప్రత్యేకంగా మహిళలకు ప్రత్యక్ష ప్రదర్శనతో అవగాహన కల్పించారు.సమాజంలో మహిళల భద్రతకు శక్తీ యాప్ ఎంత ముఖ్యమో సిబ్బంది వివరించడం స్థానిక మహిళల్లో మంచి స్పందన పొందింది.

# అరణ్యంలో అలజడి!



**ప్రజలకి చేరువ**
ప్రకృతి రమణీయత.. ఆహ్లాదకర వాతావరణం... నిత్యం రాకపోకలు సాగించే సందర్శకులు.. సుందరమైన పర్యటక ప్రాంతంగా గుర్తింపు పొందిన మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో తుపాకులు గర్జించాయి. సాయుధ బలగాలకు, మావోయిస్టులకు మధ్య కాల్పులతో మన్యం ప్రతిధ్వనించింది. మారేడుమిల్లి మండలం గుజ్జుమామిడివలస పంచాయతీ పరిధిలోని ఇజ్జులూరు పరిసర దట్టమైన అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం మావోయిస్టులకు, కూంబింగ్ నిర్వహిస్తున్న బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఇందులో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, ఆయన భార్య, మరో నలుగురు మావోయిస్టులు తుపాకీ తూటాలకు నేలకొరిగారు. తప్పించుకున్న మావోయిస్టులు జనజీవనంలో కలిసిపోయే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎక్కడికక్కడ విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చూసేందుకు వచ్చిన వాహనాలు, బస్సులను సైతం జల్లెడ పడుతున్నారు. ప్రస్తుతం పరిణామాల నేపథ్యంలో మన్యంవ్యాప్తంగా ఉద్విగ్న వాతావరణం నెలకొంది. ఎప్పుడు, ఏం జరుగుతుందోనని గిరిజనం బిక్కుబిక్కుమంటున్నారు.ఆపరేషన్ కగార్తో.. ఏఓబీలోకి రాక... ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో కేంద్రంతోపాటు అక్కడి రాష్ట్ర ప్రభుత్వ బలగాలు నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్ మావోయిస్టు పార్టీకి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. మావోయిస్టుల కదలికలపై పూర్తిగా నిఘా పెట్టడం, విస్తృతంగా దాడులు జరుగుతుండటంతో.. వారు తలదాచుకునేందుకు ఆంధ్రా-ఒడిశా సరిహద్దు (ఏఓబీ) ప్రాంతాలకు చేరుకుంటున్నారు. ఈ మేరకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందుకున్న ఆంధ్రా పోలీసులు పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టడంతోపాటు నిఘాను విస్తృతం చేశారు. ఏఓబీలో మావోయిస్టుల అడుగుజాడలను గుర్తించిన బలగాలు కూంబింగ్ ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం మావోయిస్టులకు, సాయుధ బలగాలకు ఎదురుకాల్పులు జరిగాయి. ఇందులో ప్రాణాలు కోల్పోయిన అగ్రనేత, కేంద్రకమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్యతోపాటు మరో నలుగురి మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఆసుపత్రి వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే కళావెంకట్రావు



గరివిడి : వైకాపా పాలనలో అన్ని విధాలుగా నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. గరివిడి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా వారి ఖాతాల్లో నగదు జమ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు తెలిపారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులే కేంద్రాలకు వచ్చి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. చీపురుపల్లి నియోజకవర్గంలో 36 వేల మంది రైతులకు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కింద రూ. 23 కోట్లు నిధులు అందించిన్నట్టు చెప్పారు. రైతును రాజు చేయడమే లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తున్నట్టు పేర్కొన్నారు.

